keratam.in www.digital.keratam.in

# కెరటం

శనివారం, 08 ఏప్రిల్ 2023 పేజీలు 08



# శ్రీనన్నతోనే ..



" పేదల గడపన పొద్దుగా వెలుగులు నింపిన నాయకుడు పొంగులేటి.. ఆకలి కడుపున మెతుకులా ఆకలి తీర్చే మానవతా వాది శ్రీనన్న.. పోరాటాల పొలికేకై పిడికిలి ఎత్తి బీఆర్ఎస్ పార్టీపై సమరశంఖం పూరించిన ధీశాలి.. నమ్ముకున్న వారికి కొండంత భరోసా.. ఆపద అంటూ ఎవరు వచ్చినా కంటికి రెప్పలా కాపాడే మానవతామూర్తి.. పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మద్దతిస్తేనే సమాజానికి మేలు జరుగుతుంది " అన్న భావనతో ఆయనతో కలిసి అడుగులు వేస్తున్నారు రేగళ్లకు చెందిన దేవరగట్ల ప్రసాద్. శ్రీనన్న, గోపాల్‌రావు అన్న మాటే శాసనంగా.. వారి ఆదేశాలే శిరోధార్యంగా.. నడుచుకుంటూ.. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అత్యంత ముఖ్య అనుచరుడిగా ఉంటూ కొత్తగూడెం నియోజకవర్గంలో పొంగులేటి కార్యక్రమాలను ఊకంటి గోపాల్‌రావు సారధ్యంలో విస్తృతంగా నిర్వహిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లకు చెందిన దేవరగట్ల ప్రసాద్‌పై కెరటం ప్రత్యేక కథనం..

శామ్, ఏప్రిల్ 07(కెరటం ప్రతినిధి)

# నా అడుగు..

- నమ్ముకున్న వారికి కొండంత భరోసా పొంగులేటి శ్రీనన్న
- ఆయనకు మద్దతిస్తేనే సమాజానికి మేలు
- పేదల గడపన పొద్దుగా నిలిచిన నాయకుడు పొంగులేటి
- పోరాటానికి పొలికేకై బీఆర్ఎస్‌పై పిడికిలి ఎత్తిన ధైర్యశాలి
- సాయం అంటే ఆ క్షణమే చేయూత అందించే గొప్ప మానవతావాది
- శ్రీనన్న, గోపాల్‌రావు అన్నల సేవాగుణం నచ్చే ప్రయాణం
- పొంగులేటి శ్రీనన్న అభిమాని దేవరగట్ల ప్రసాద్
- పొంగులేటితో ప్రసాద్ ప్రయాణంపై కెరటం ప్రత్యేక కథనం..

## శ్రీనన్న నిర్ణయమే మాకు శిరోధార్యం

**రాజకీయం రంగప్రవేశంతోనే ప్రభంజనం..**

గ్రామంలో ఆది నుంచి కూడా అనేక సేవా కార్యక్రమాలతో అందరికీ సుపరిచితుడిగా.. మంచి సేవా గుణం కలిగిన వ్యక్తిగా దేవరగట్ల ప్రసాద్‌కు పేరుంది. ఇది గుర్తించిన మనోహర్‌బాబు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి చేరాలని ఆహ్వానించగా, రాజకీయాల్లోకి వస్తే మరింత సేవలు విస్తృతం చేయవచ్చన్న ఆలోచనతో ఆయన ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన పార్టీలో వచ్చి ద మిగతా 2లో...














చేరిన వెంటనే పార్టీలో ఎంతో సీనియర్ సభ్యులు ఉన్నప్పటికీ ఆయన తండ్రి దేవరగట్ల శ్రీనివాస్ ఎంపీటీసీగా, ప్రసాద్‌కు వార్డు సభ్యునిగా అవకాశం దక్కింది. ప్రసాద్ వార్డు మెంబర్‌గా 330 ఓట్లకు గాను 312 ఓట్లు సాధించిగా, ఎంపీటీసీ అభ్యర్థిగా తండ్రి శ్రీనివాస్‌కు 480 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించి ప్రజల్లో వారికి వున్న ఆదరణను చాటుకున్నారు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రజల్లోనే ఉంటూ వారికి అవకాశం ఉన్నప్పుడల్లా రేగళ్ల, గట్టుమళ్ల, బంగారు చెలక తదితర ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో ఆపద అంటూ వచ్చిన వారికి సాయం చేస్తూ బాసటగా నిలుస్తున్నారు మన దేవరగట్ల ప్రసాద్.

**సేవా కార్యక్రమాలతో కలిసి..**
**ముఖ్య అనుచరుడిగా ఎదిగి...**

కరోనా విలయ తాండవం చేస్తున్న తరుణంలో హిమజా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రేగళ్ల, గట్టుమల్ల, బంగారు చెలక వంటి మారుమూల ప్రాంతాల్లో నిత్యావసర సరుకులు, మాస్కులు, శానిటైజర్లు వంటి పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని ట్రస్ట్ చైర్మన్ ఊకంటి గోపాలరావు ఆలోచన చేశారు. అదే తరుణంలో నిరుపేద ప్రజలకు తమ వంతు సేవా కార్యక్రమాలు చేస్తున్న దేవరగట్ల ప్రసాద్‌ను గుర్తించి ఈ సేవా కార్యక్రమాల బాధ్యతను అప్పగించారు గోపాల్‌రావు. అప్పటి నుంచి ఊకంటి గోపాల్‌రావు చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితుడై ఆయనతోనే ప్రయాణాన్ని కొనసాగి స్తున్నారు. ఆయనతో ప్రయాణమే నేడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వైపు అడుగులు వేసేలా చేసింది. అలా సేవా కార్యక్రమాలతో కలిసిన ప్రసాద్ నేడు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, ఊకంటి గోపాల్‌రావుకు అత్యంత ముఖ్య అనుచరుడిగా ఎదిగారు.

## శీనన్నే మాకు సర్వస్వం..

ఆపద వచ్చిందని వెళ్లిన వారికి కాదన కుండా సాయం చేసే గొప్ప నాయకుడు పొంగులేటి శ్రీనన్న. వైద్యం పరంగా ఎంతో మందికి అండగా నిలిచారు. పొంగులేటి స్టాండే మా స్టాండ్. పొంగులేటి శీనన్న ఒక్క ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పరిమితం కాదు. యావత్ రాష్ట్రానికి ఆయన అవసరం. రేపటి రోజున ఖమ్మం నుండి రాజకీయాలను శాసించబోతున్నారు. ఆయనంటే జనానికి ఉన్న ప్రత్యేకమైన అభిమానం. ముమ్మాటికీ ఆయన ఒక బ్రాండ్. ఆ బ్రాండ్‌ను కదిలించడం ఎవరివల్లా కాదు. ఊకంటి గోపాల్‌రావు సారధ్యంలో శ్రీనన్న అడుగులోనే మా అడుగులు ఉంటాయి.

**- దేవరగట్ల ప్రసాద్, పొంగులేటి ముఖ్య అనుచరుడు**





# భద్రాద్రి జిల్లాకు జాతీయ స్థాయి పురస్కారం

- **గౌతంపూర్ పంచాయతీకి జాతీయ స్థాయిలో మొదటి స్థానం**
- **నిరంతర కృషి ఫలితంగా దక్కిన గౌరవం**
- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్**
- **సర్పంచ్‌తో పాటు అధికారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు**

**శామ్, ఏప్రిల్ 07**(కెరటం ప్రతినిధి)

చుంచుపల్లి మండల పరిధిలోని గౌతం పూర్ పంచాయతికి జాతీయస్థాయిలో హెల్ది పంచాయ అవార్డు రావడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. 9 అంశాలలో అవార్డులు ఎంపిక ప్రక్రియ జరిగిందని, వాటిలో హెల్ది పంచాయతి విభాగంలో గౌతంపూర్ పంచాయతీకి జాతీయ స్థాయిలో మొదటి స్థానం లభించినట్లు చెప్పారు. పంచాయతీలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలు, పచ్చదనం పెంపొందించుటకు చేపట్టిన చర్యలు, మురుగునీరు నిర్వహణ తదితర అంశాలపై చేసిన కృషికి జాతీయ స్థాయిలో లభించిన గౌరవమని ఆయన పేర్కొన్నారు. వ్యర్థాలు, వ్యాధులు నుండి స్వచ్ఛత కొరకు చేసిన నిరంతర కృషి ఫలితంగా నేడు మన జిల్లాకు జాతీయ స్థాయిలో హెల్ది పంచాయతి విభాగంలో మొదటి స్థానం వచ్చినట్లు చెప్పారు. ఇదే కృషితో



మన జిల్లాను అభివృద్ధి లో రోల్ మోడల్ గా తయారు చేయాలని చెప్పారు. ఈ అవార్డు సాధించడం మనందరి పనితనానికి లభించిన గౌరవమని ఆయన పేర్కొన్నారు. అవార్డు సాధనకు కృషి చేసిన సర్పంచ్ పోడియం సుజాత, కార్యదర్శి జక్కంపూడి షర్మిళ, డిపిఓ రమాకాంత్, డిఆర్డీఓ మధుసూదన్ రాజును, జడ్పి సీఈఓ విద్యాలత, ఎంపీడీఓ రమేష, ఎంపిఓ సత్యనారాయణ, జిల్లా వైద్యాధికారి డా శిరీష, ఎఎన్‌ఎంలు సిహెచ్ విజయకుమారి, బి.తులసి, ఎల్. కౌసల్య, టి.కాంతామణి, ఆశా కార్యకర్తలు ఎం.సరిత, ఆర్.సరోజ, కె.నిర్మల, బి.వెంకటలక్ష్మిలను కలెక్టర్ అనుదీప్ ప్రత్యేకంగా అభినందించారు.



## న్యూ లైఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శీతల పానీయాల పంపిణీ

**శామ్, ఏప్రిల్ 07**(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం దమ్మపేట సెంటర్ నందు గుడ్ ఫ్రైడే సందర్భంగా న్యూ లైఫ్ స్వచ్చంద సేవ సంస్థ అధినేత సాలి భాస్కర్ ఆధ్వర్యంలో 3000 మందికి శీతల పానీయాలు అందించి బాటసారులు దాహం తీర్చాడు. సాలి భాస్కర్ చాటుకున్న మానవతా దృక్పథానికి పలువురి ప్రముఖులు ప్రశంసించారు.



# బీఆర్ఎస్ పార్టీలో అవమానాలు తప్ప వేరే ఉండవు

- పొంగులేటికి టికెట్ ఇవ్వకుండా కేసీఆర్ మోసం
- ఉమ్మడి జిల్లాలో ప్రతి గడపకూ సాయం చేసిన నేత పొంగులేటి
- కేసీఆర్ తాత అడిగిన బీఆర్ఎస్‌లోకి వచ్చేది లేదు
- రేపు గూడెంలో జరిగే ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి
- శ్రీనన్న కుటుంబ సభ్యులందరూ హాజరయ్యేలా చర్యలు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య
- కొత్తగూడెంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు





**శామ్, ఏప్రిల్ 07(కెరటం ప్రతినిధి)**

"పొంగులేటి టికెట్ ఇవ్వకుండా కేసీఆర్ మోసం చేశారని, అంతేకాకుండా ఎన్నో అవమానాలకు గురి చేశారని, బీఆర్ఎస్ పార్టీలో అవమానాలు తప్ప వేరే ఉండవని భావించి మేమందం చర్చించి నిర్ణయించుకుని బయటకు వచ్చామని, ఉమ్మడి జిల్లాలో ప్రతి గడపకూ సాయం చేసిన నేత పొంగులేటి అని, కేసీఆర్ కాదు కదా ఆయన తాత అడిగిన బీఆర్ఎస్‌లోకి వచ్చేది లేదని, రేపు గూడెంలో జరిగే ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో తమకు, శీనన్నకు చాలా అవమానాలు జరిగాయని అందుకే ఆ పార్టీ నుండి బయటకు వచ్చి తటస్థంగా ఉంటున్నామని కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య చెప్పారు. కొత్తగూడెంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, నాగేందర్ త్రివేది, తూము చౌదరితో కలిసి విలేఖర్లతో మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలో ఉన్న కొత్తగూడెం, కొత్తగూడెం టౌన్, పాల్వంచ, పాల్వంచ టౌన్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ ప్రాంతాల నుంచి రేపు నిర్వహించే పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ సమ్మేళనానికి భారీగా 15వేల నుంచి 20వేల మంది శ్రీనన్న అభిమానులు తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సభకు పైసలు ఇచ్చినా జనం వెళ్లలేదని, పొంగులేటి శ్రీనన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెడుతున్న ఆత్మీయ సమ్మేళనాలకు ఒక్క రూపాయి ఇవ్వకున్నా వేలాది తరలివస్తున్నారని తెలిపారు. ఖమ్మంలో లేదా తరువాత జరిగే సభలో ఏ పార్టీలో చేరేది శ్రీనన్న ప్రకటిస్తారన్నారు. ఒక ఎంపీగా, పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఉండి ముగ్గురు ఎమ్మెల్యేలను గెలిపించుకున్న అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరితో టికెట్ ఇవ్వకుండా సీఎం కేసీఆర్ మోసం చేశారని తెలిపారు. కష్టం వచ్చినా చావు వచ్చినా.. శుభకార్యమైనా సాయం అందించే గొప్ప మనసున్న మహారాజు పొంగులేటి శ్రీనన్న అన్నారు. త్వరలో ఖమ్మంలో సుమారు లక్ష మందితో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోబోతున్నామని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలు పాటు పొంగులేటి శ్రీనన్న ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ నెల 9న సాయంత్రం 4గంటలకు ప్రకాశం స్టేడియంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి భారీ సంఖ్యలో శ్రీనన్న అభిమానులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు మోడీకి లేదు

- మోడీ పర్యటను నిరసిస్తూ జిల్లా వ్యాపిత నిరసనలకు పిలుపునిస్తున్నాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా



**శామ్, ఏప్రిల్ 07(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రానికి అడుగడుగునా అన్యాయం చేస్తున్న మోడీకి ఈ రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. స్థానిక శేషగిరిభవన్లో ఆయన మాట్లాడుతూ బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెూదా, గిరిజన విశ్వవిద్యాలయం వంటి విభజన హామీల ను అమలు చేయకుండా తెలంగా ణకు తీరని అన్యాయం చేశారన్నారు. తెలంగాణకు గుండెకాయ అయినటువంటి బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయబోనని చెబుతూనే నాలుగు గనులను ప్రైవేటీకరించే చర్యలకు పూనుకున్నారన్నారు. ప్రధాన మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి తెలంగాణ ప్రజలను, సింగరేణి కార్మికులను మోసం చేయడమేంటని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వ విధానాల వలన దేశంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను, దేశ సమైక్యత, సమగ్రతలకు వాటిల్లే ప్రమాదాలకు తిప్పికొట్టాల్ని అవసరం ప్రజలపై ఉందన్నారు. భారత్ రైల్ ప్రారంభంకోసం శుక్రవారం నరేంద్ర మోడీ హైద్రాబాద్ పర్యటను నిరసనగా 'మోడీ గో బ్యాక్' నినాదంతో జిల్లా వ్యాపితంగా ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అబేద్కర్ విగ్రహాల వద్ద నల్లబ్యాడ్జీలు, నల్ల దుస్తులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని, అదేవిదంగా బొగ్గగనుల ప్రైవేటీకరణను నిరసిస్తూ గనులు, ఉపరితల విభాగాల అధికారుల కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టడంతోపాటు నల్లబ్యాడ్జీలతో కార్మికులు విధులకు హాజరై నిరసన తెలుపుతారని సాబీర్ తెలిపారు.



## నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన నాగా సీతారాములు

**శామ్, ఏప్రిల్ 07(కెరటం ప్రతినిధి)**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ నాయకులు కందుకూరు నాగేశ్వరరావు కుటుంబాన్ని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పరామర్శించారు. పాల్వంచ మండలం దంతేలబోర గ్రామంలోని వారి ఇంటికి వెళ్లిన నాగా సీతారాములుగు అదే ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకోని వచ్చిన నాగేశ్వర రావు సతీమణి నరసమ్మ ను ఓదార్చి ప్రమాద ఘటన తాలూకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. వ్యక్తిగతంగా తాను ఓ మంచి మిత్రుడ్ని, పార్టీ ఓ నాయకుడిని కోల్పోయామని నాగా సీతారాములు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదం లో నాగేశ్వరరావు వంటి సమర్థుడైన నేతను కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఆయన ఎంతో నిబద్ధత ఉన్న నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లపు యాకయ్య, జోనబోయిన నాగభూషణం, రావిశెట్టి రాంబాబు, వంటశాల లక్ష్మణరావు, రంగయ్య, బుజ్జిబాబు, సత్యం, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



